నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 17 జనవరి 2025 పేజీలు 8

అధికారులు, ప్రజాప్రతినిధులు

# సమన్వయంతో పని చేయండి

- వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలు చేపట్టండి
- రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి.భరత్


మాట్లాడుతున్న మంత్రి టీజీ .భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. మిగతా 2లో



# రసవత్తరంగా
# విజయ డైయిరీ ఎన్నికలు

- ఖాళీ అయిన మూడు డైరెక్టర్ల స్థానాలకు నేడు నామినేషన్లు
- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అధికార-ప్రతిపక్షాలు
- డైయిరీ వద్ద భారీ బందోబస్తు
- నామినేషన్‌దారుల పై తీవ్ర బత్తిళ్ళు
- ఎన్నికలు నిలుపుదల చేయాలని కోర్టును ఆశ్రయించిన డైరెక్టర్



విజయ పాల డైయిరీ

2లో

కర్నూలు జిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సమితి ఎన్నికలు సార్వత్రిక ఎన్నికలను తలపిస్తున్నాయి. ఖాళీ అయిన మూడు డైరెక్టర్ల స్థానాల కోసం శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ జరుగనుంది. అధికార ప్రతిపక్షాలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. విజయ డైయిరీ వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఖాళీ అయిన మూడు డైరెక్టర్ల స్థానానికి నామినేషన్లు వేసే సొసైటి అధ్యక్షులు తీవ్ర ఒత్తిళ్ళను ఎదుర్కొంటున్నారు. ఒక వైపు అధికార పార్టీ ఒత్తిళ్ళు ఉంటే మరోవైపు పోలీసు ఒత్తిళ్ళను తీవ్ర స్థాయిలో ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పాలక మండలి 15 మంది డైరెక్టర్లలో ఆళ్ళగడ్డ, పాణ్యం, బనగానపల్లె నియోజకవర్గాలకు చెందిన మూడు డైరెక్టర్ల స్థానాలు ఖాళీ అయ్యాయి. ఆయా డైరెక్టర్లను ఆయా నియోజకవర్గాల నుంచే నామినేషన్లు దాఖలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నికలను నిలుపుదల చేయాలని బండారు సుబ్బరాయుడు కోర్టును ఆశ్రయించినట్లు తెలుస్తోంది. డైరెక్టర్ల ఎన్నికలను అధికార తెలుగుదేశం ప్రతిపక్ష వైసీపీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ప్రతిపక్ష మాజీ ఎమ్మెల్యేలు శుక్రవారం నంద్యాలకు చేరుకునే అవకాశాలు కనిపిస్తున్న నేపథ్యంలో మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది..

శ్రీశైలంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలకు

# శాస్త్రోక్తంగా పూర్ణాహుతి


చండీశ్వరస్వామికి పుష్కరిణిలో శాస్త్రోక్తంగా అవబృధస్నానం చేయిస్తున్న దృశ్యం

- సాంప్రదాయబద్ధంగా సదస్యం, నాగవల్లి, ధ్వజావరోహణ కార్యక్రమాలు
- నేడు స్వామి అమ్మవార్లకు పుష్పోత్సవం, శయనోత్సవం
- నేటితో ముగియనున్న సంక్రాంతి బ్రహ్మోత్సవాలు

2లో


హెూమగుండంలోకి హెూమద్రవ్యాలను సమర్పిస్తున్న ఈఓ,అర్చకులు

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# గత ప్రభుత్వ కక్ష సాధింపుతోనే షాదీఖానా నిర్మాణం నిలిపివేత

- షాదీఖానా నిర్మాణానికి రూ.1కోటి నిధులు విడుదల
- 9నెలల కాలంలో షాదీఖానా నిర్మాణం పూర్తి చేస్తాం
- షాదీఖానా భవన నిర్మాణ పనులను ప్రారంభించిన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి



2లో
షాదీఖానా పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి

గణతంత్ర్య దినోత్సవ వేడుకలను

# ఘనంగా నిర్వహించాలి

➲ కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష


2లో
మాట్లాడుతున్న కలెక్టర్ పి. రంజిత్‌బాష

పెద్దకడుబూరు,చిన్నకడుబూరు గ్రామాలలో

# వింత ఆచారం..?


2లో
వేటాడి తెచ్చుకున్న జంతువులను,పక్షులను ఊరేగిస్తున్న దృశ్యం

# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయండి

**(మొదటి పేజి తరువాయి)**

గురువారం ప్రభుత్వ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషతో కలిసి ఆయా శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి టీజీ భరత్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి ప్రాధాన్యత పరంగా ఏమి చేస్తే జిల్లాకు బాగుంటుందనే వివరాలను ఇవ్వాలని, వాటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పల్లె పండుగ కింద ఇంకా పెండింగ్‌లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఆర్అండ్‌బీ ద్వారా పాట్‌హోల్ ఫ్రీ కింద చేపడుతున్న రోడ్ల నిర్మాణానికి సంబంధించి గుంతలను పూడ్చే పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇతర శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులను కూడా నిర్దేశించిన గడువులోపల పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పుచ్చకాయలమాడ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను ఇవ్వాలని, రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడి వాటి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్వో వెంకటనారాయణమ్మ, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, ఆర్అండ్‌బీ ఎస్ఈ మహేశ్వరరెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

# రసవత్తరంగా విజయ డైయిరీ ఎన్నికలు

**నంద్యాల మేజర్‌న్యూస్ బ్యూరో :** విజయ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘంలో 133 పాల సొసైటిలు ఉన్నాయి. అందులో 18 వేల లీటర్ల పాల సేకరణ సొసైటిలు 88 ఉన్నాయి. అందులో 2023 - 2024 సంవత్సరానికి గాను రెండు జనరల్ బాడీ సమావేశాలకు హాజరైన 67 సొసైటిలకు మాత్రమే డైరెక్టర్ల ఎన్నికల్లో ఓటు హక్కు ఉంది. శుక్రవారం నామినేషన్లు ప్రక్రియతో ఎన్నికలు ప్రారంభం కానున్నాయి. 18న నామినేషన్ల ఉపసంహరణ, 27న పోలింగ్ అదే రోజు ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి. పాణ్యం నియోజకవర్గం నెరవాడ సొసైటి అధ్యక్షురాలు సరళమ్మ ఆళ్ళగడ్డ నియోజకవర్గం గంగవరం అధ్యక్షులు ఉడత రమణ, బనగానపల్లె నియోజకవర్గం గిద్దలూరు సొసైటి అధ్యక్షులు కామిరెడ్డి చెన్నారెడ్డిల పదవీ కాలం ముగిసింది. ఆయా డైరెక్టర్ల స్థానంలో కొత్తవారిని ఎన్నుకోనున్నారు. మొత్తం 15 మంది డైరెక్టర్‌లలో శిరివెళ్ళ సొసైటి అధ్యక్షులు సూర సుబ్బరాయుడు, గోనవరం బండారు సుబ్బరాయుడు, అబ్దుల్లాపురం రఘుస్వామిరెడ్డి, నెరవాడ సరళమ్మలు అధికార తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచారు. మిగిలిన దీబగుంట్ల పిపి మధుసూదన్‌రెడ్డి, నగళ్ళపాడు గంగుల విజయ సింహారెడ్డి, ఇంజేడు కామిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, బాచాపురం అన్నం పోలిరెడ్డి, మసీదుపురం బాల గంగాధర్‌రెడ్డి , బండిఆత్మకూరు సీమ రవికాంత్‌రెడ్డి, తమ్మడపల్లె రామలక్ష్మమ్మలు ప్రతిపక్ష వైసీపీ మద్దతుదారులుగా ఉన్నారు. శుక్రవారం ప్రారంభం కానున్న ఎన్నికల ప్రక్రియను నిలుపుదల చేయాలని గోనవరం బండారు సుబ్బరాయుడు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న కోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది. విజయ డైయిరీని తిరగి చేజిక్కించుకోవాలని అధికార పార్టీ పట్టుదలతో ఉండగా, డైయిరీని తమ చేతిలో నుంచి వెళ్లిపోకుండా కాపాడుకోవాలని ప్రతిపక్ష వైసీపీ తీవ్రంగా శ్రమిస్తున్నాయి. అధికార పార్టీ నుంచి ఎవరు నామినేషన్లు దాఖలు చేస్తారన్న దానిపై తీవ్ర ఉత్కంఠత నెలకొంది. ప్రతిపక్ష వైసీపీ నుంచి గత డైరెక్టర్లలో ఉడత రమణ, కామిరెడ్డి చెన్నారెడ్డిల పేర్లు దాదాపు ఖరారు అయ్యాయి. మిగిలిన డైరెక్టర్ స్థానం పాణ్యం నియోజయవర్గం నుంచి ఎవరూ అభ్యర్థి అన్నదానిపై వైసీపీలో తీవ్ర పోటీ ఉన్నట్లు తెలుస్తోంది.

# శ్రీశైలంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా పూర్ణాహుతి



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల మహా క్షేత్రంలో వైభవంగా జరుగుతున్న సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు గురువారం శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి అమ్మవార్లకు అర్చకులు, వేదపండితులు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి యాగశాలలో చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాధికాలు నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి,కలశోద్వాసన, త్రిశూలస్నానం, మహాదాశీర్వచనం జరిపించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో శాస్త్రోక్తంగా నారికేళాలు, పలు సుగంధ ద్రవ్యాలు,నూతన వస్త్రాలు మొదలైన ద్రవ్యాలను హోమగుండంలోకి ఆహుతిగా సమర్పించి యాగ పూర్ణాహుతి కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అనంతరం వసంతోత్సవం జరిపించారు. చండీశ్వరస్వామికి సరస్వి పుష్కరిణిలో అర్చకులు, ఈఓ శ్రీనివాసరావు శాస్త్రోక్తంగా అవబృథస్నానం నిర్వహించారు.

**సదస్యం - నాగవల్లి :** సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సాయంత్రం స్వామి అమ్మవార్ల నిత్యకల్యాణ మండపంలో సదస్యం,నాగవల్లి కార్యక్రమాలను నిర్వహించారు. సదస్యం కార్యక్రమంలో వేదపండితులచే వేదస్వస్తి నిర్వహించారు. నాగవల్లి కార్యక్రమంలో సంక్రాంతి పర్వదినాన కల్యాణోత్సవం జరిపించబడిన అమ్మవారికి ఆగమశాస్త్ర సంప్రదాయం మేరకు మెట్టెలు,నల్లపూసలను సమర్పించారు. అలాగే సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం ధ్వజావరోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాల మొదటి రోజున బ్రహ్మోత్సవ ప్రారంభ సూచికంగా ఆలయ ధ్వజస్తంభంపై ఆవిష్కరింపజేసిన ధ్వజపటాన్ని అవరోహణ చేశారు.

**నేడు అశ్వవాహన సేవ :** బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు శుక్రవారం శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామి అమ్మవారులు అశ్వవాహనసేవలో భక్తులకు దర్శనమిస్తారు. అశ్వ వాహనంపై ఆశీనులైన స్వామి అమ్మవార్లకు ఆలయ ఉత్సవం నిర్వహిస్తారు. అనంతరం స్వామిఅమ్మవార్లకు పుష్పోత్సవం,శయనోత్సవం, ఏకాంతసేవ జరిపిస్తారు. ఆయా పూజా కార్యక్రమాలతో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

# డిజిటల్ అసిస్టెంట్ లేక ఇబ్బందులు ఎన్నో..?

**చిన్నతుంభళం గ్రామస్తులు ఆవేదన**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్న తుంభళం గ్రామంలోని స్థానిక గ్రామసచివాలయం నెంబరు. - 1.నెంబరు-2.లలో గతనెల రోజులునుండి డిజిటల్. వెల్ ఫేర్ అసిస్టెంట్లు లేకపోవడంతో గ్రామస్తులు. రైతులు. విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతు న్నామని గ్రామస్తులు చాకలి నారాయణ. సునిల్. బాలరాజు.రాహుల్. ఈరన్నలు గురువారం విలేకరుల కు తెలిపారు. అలాగే కులధృవీకరణపత్రం ఇతరత్రా పనులపై స్థానిక గ్రామ సచీవాలయాలు వద్దకు వెళ్లితే అక్కడ వెల్ఫేర్ అసిస్టెంట్. డిజిటల్ అసిస్టెంట్ లేక పోవడంతో అధిక వ్వయా ప్రయాసల కోర్చి మండల కేంద్రమ్కైన పెద్దకడుబూరు గ్రామానికి చేరుకొని అక్కడ పనులు చేయించికొని తిరిగి తమ స్వంత గ్రామంమైన చిన్నతుంభళంని చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదనవ్యక్తం చేశారు. తమ గ్రామానికి వెల్ఫేర్. డిజిటల్ అసిస్టెంట్ లను నియమించమని పలుమార్లు గ్రామస్తులు ఎంపిడిఓను కోరామని అయిన ఆయన ఏమాత్రం స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామంలోని గ్రామ సచివాలయంలో ఒకరు వెల్ఫేర్. మరోకరు డిజిటల్ అసిస్టెంట్లను నియమించి తమను ఆదుకోవాలని పలువురు రైతులు. విద్యార్థులు. గ్రామ ప్రజలు కోరారు.



గత ప్రభుత్వం కక్షసాధింపుతోనే

# షాదీఖానా నిర్మాణం నిలిపివేత



షాదీఖాన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని షాదీఖాన భవన నిర్మాణ పనులను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పునః ప్రారంభించారు. బనగానపల్లె పట్టణంలోని పాతబస్టాండు వద్ద గల షాదీఖాన గతంలోనే నిర్మాణానికై శ్రీకారంచుట్టి పనులు చేసినా ఆ తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం అడ్డుకోవడంతో నిర్మాణ పనులు ఆగిపోయాయి. అయితే నేడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం మంత్రిగా బి.సి జనార్ధన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించడంతో అసంపూర్తిగా వదిలేసిన షాదీఖాన పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి బి.సి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ ఆశిస్సులతో పేద మధ్యతరగతి ముస్లీం మైనార్టీల వివాహాలు జరుపుకునేందుకు వీలుగా బనగానపల్లెలో షాదీఖాన నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. దీని కోసం ప్రభుత్వం 1కోటి రూపాయలు విడుదల చేసినట్లు తెలిపారు. దీనికి అదనంగా తన సొంత నిధుల నుండి 30లక్షల మేర షాదీఖాన నిర్మాణానికి ఖర్చు చేశామన్నారు. అయితే ప్రభుత్వం మారడంతో స్థానిక ఎమ్మెల్యే ముస్లీం మైనార్టీలపై కక్షసాధింపులో భాగంగా నిర్మాణ పనులు ముందుకు తీసుకెళ్లకుండా అడ్డుకోవడం జరిగిందన్నారు. బనగానపల్లెలో ముస్లీం సోదరులు నాటి ఎన్నికల్లో తనకు అండగా నిలిచి మంచి మద్దతు ఇచ్చారనే నెపంతో కాటసాని రామిరెడ్డి షాదీఖాన నిర్మాణ పనులను అడ్డుకున్నారని మంత్రి మండిపడ్డారు. ఈ భవన నిర్మాణానికి సరైన సమయంలో పనులు పూర్తి కాకపోవడంతో అదనంగా 20లక్షలు భారంపడే అవకాశం ఉందన్నారు. వారి కక్ష్య సాధింపు చర్యల వల్ల తన సొంత నిధులు 30 లక్షలు మరో 20లక్షలు మొత్తం 50లక్షల రూపాయలు దుర్వినియోగం అయ్యాయని తెలిపారు. ముస్లీం సోదరులు నిరుపేద, మధ్య తరగతి వారు ఇండ్ల వద్ద పెండ్లిలు చేసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని షాదీఖాన నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని తాను గతంలో కూడా అనేకసార్లు చెప్పినా ఎవ్వరూ పట్టించుకోలేదన్నారు. బనగానపల్లె మైనార్టీ సోదరుల రుణం తీర్చుకునేందుకు షాదీఖాన నిర్మాణం తిరిగి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి మైనార్టీ శాఖా మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ సహకారంతో నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులు 1.17 ఎకరాల భూమి ఉందని ఇందులో అన్యాక్రాంతమైన అక్రమాలకు పాల్పడిన వారికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. షాదీఖాన నిర్మాణంతోపాటు కాపౌండ్‌వాల్ నిర్మాణం కూడా చేపడతామని వారు తెలిపారు.

# గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** గణంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష సంబంధిత అధికారులను ఆదేశంచారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ పతాకావిష్కరణ, బ్యారికేడింగ్, వైట్‌వాట్ వంటి ఏర్పాట్లతో పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లను వేడుకలకు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్వాతంత్ర సమర యోధుల కుటుంబాలకు, ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని, సీటింగ్ తదితర ఏర్పాట్లను చేయాలని ఆర్డీవోను ఆదేశించారు. ఎక్కువ సేపు పిల్లలు ఎండలో నిలబడకుండా 30నుంచి 45నిమిషాల్లోపు సాంస్కృతిక కార్యక్రమాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల నుంచి ప్రభుత్వ పథకాల వివరాలను క్రోడికరించి సందేశాన్ని రూపొందిచాలన్నారు. పరేడ్ గ్రౌండ్స్‌లో తాగునీటి ఏర్పాట్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలును ప్రతిబింబిస్తూ శకటాలు, స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, అదనపు ఎస్పీ అడ్మిన్ జి.హుసేన్‌పీరా, డీఆర్వో వెంకటనారాయణమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**పెద్దకడుబూరు,చిన్నకడుబూరు గ్రామాలలో**

# వింత ఆచారం..?

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ వచ్చిందంటే మంత్రాలయం నియోజకవర్గంలోని పెద్దకడుబూరు,చిన్నకడుబూరు గ్రామాలలో ఓ వింత ఆచారం కొనసాగుతుంది. వివరాల్లోకి వెళితే..సంక్రాంతి పండుగ పర్వదిన సందర్భంగా పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్నకడుబూరు. పెద్దకడుబూరు గ్రామాలలో ప్రజలు పూర్వ కాలము నుండి వింత ఆచారం కొనసాగిస్తున్నారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు పెద్దకడుబూరు. చిన్నకడుబూరు గ్రామాలలో కొంత మంది యువకులు పండుగ రోజున ఉదయం నుంచి కుక్కలను, మారణాయుధాలు వెంటతీసుకొని అడివిలోకి బయలుదేరాతారు. అక్కడనుంచి సాయంత్రం వరకు వేటాడిన కుందేలు, ఉడుతలు,ఉడుములు, సాంద్రాకాకి, బాతు ,కొంగలు వంటివి ఏవి దొరికితే వాటిని తెచ్చుకొని అదేరోజున వారు వాటిని మారణాయుధాలకు ధరించిన వాటిని గ్రామాల చివరి నుండి సాయంత్రం సమయంలో మేళతాళలు, డప్పులు, డ్రమ్స్ లతోను గ్రామం పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామ చావిడి వద్దకు చేరుకుంటారు. అక్కడ నుండి వేటాడి తెచ్చిన వాటిని గ్రామ పెద్దలైన వారికి వివరిస్తారు. గ్రామ చావిడి వద్దనుంచి మళ్లీ ఊరేగింపుగా తీసుకెళ్లి ఆవుల కట్ట వద్దకు వెళ్లి అక్కడ ఊరేగింపు తీసుకొచ్చిన కుందేలు మిగితా వాటిని ఒకచోటకోసి అక్కడున్న నాలుగైదు కుల మేటిలకు పంపిణీ చేస్తారని గ్రామస్తులు తెలిపారు. ఈఆచారం జిల్లాలో ఎక్కడ లేని విధంగా ఈ వింత ఆచారం పెద్దకడుబూరు ,చిన్నకడుబూరు గ్రామాల లో మాత్రమే ఉందన్నట్లు పలువురు భావిస్తున్నారు.

# గత పాలకులు పేరు పెట్టకుండా అవమానించారు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెడతామని గత పాలకులు అధికారికంగా ప్రకటించి పేరు పెట్టకుండా అవమానించారని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షుడు పల్లె శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ 2019లో ముఖ్యమంత్రి హోదాలో కర్నూలులో విమానాశ్రయం ప్రారంభోత్సవ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు ఓర్వకల్లు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం తరపున కోరామన్నారు. గత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కర్నూలు విమానాశ్రయ పునఃప్రారంభంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెడుతున్నామని స్వయంగా ప్రకటించిన సమయంలో రాష్ట్ర ప్రజలు, దేశభక్తులు, రాయలసీమ వాసులంతా హర్షం వ్యక్తం చేసి సంబారలు చేసుకున్నారన్నారు. అయితే ప్రకటించి ఏళ్లు గడిచినా విమానాశ్రయానికి పేరును పెట్టకపోవడాన్ని అందరినీ ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. అనంతరం


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు దృష్టి ఈ విషయాన్ని తీసుకెళ్లి కర్నూలు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర సంఘటన కార్యదర్శి సుబ్బారెడ్డి, జిల్లా నాయకులు రాజారెడ్డి, రంగారెడ్డి, మీనాక్షిరెడ్డి, శ్రీజ్యోతిరెడ్డి, కోట్ల తిమ్మారెడ్డి, సంపతి తారకేశ్వరరెడ్డి, వెంకటతిమ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, బైరెడ్డి నవీన్‌రెడ్డి, కత్తి రాజశేఖర్‌రెడ్డి, బైరెడ్డి దినేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సాయిఅభయ్‌రెడ్డి పాల్గొన్నారు.

# భక్తులకు తప్పిన పెను ప్రమాదం


మోటార్ సైకిల్‌ను ఢీకొన్న కారు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని అల్లీనగరం గ్రామం వద్ద భక్తులకు పెను ప్రమాదం తప్పింది. గురువారం హనుమకొండకు చెందిన భక్తులు దారిలో పుణ్య క్షేత్రాలను దర్శించుకుంటూ అహోబిలం నుంచి మహానంది క్షేత్రానికి వస్తున్నారు. మార్గ మద్యంలో అల్లీనగరం వద్ద ప్రమాదవ శాత్తు రోడ్డు పక్కల ఆపి ఉన్న మోటార్ సైకిల్‌పైకి దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న నలుగురు వ్యక్తులకు స్వల్ప గాయాలు అయ్యాయని మహానంది ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి, వారి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామని అన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే.. ప్రమాదాలకు దూరం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రోడ్డుపై వాహనాలు నడిపే డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని కావున భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు తగువిధంగా అవగాహనతో వాహనాలు నడపాలంటూ ఎమ్మిగనూరు పట్టణ సిఐ శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఎమ్మిగనూరు ఆర్టీసీ బస్సుడిపో మేనేజర్ అమర్నాత్ అద్యక్షతన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను ఆరంభించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ భద్రతా


ఎమ్మిగనూరు పట్టణ సిఐ శ్రీనివాసులను ఆహ్వానిస్తున్న డిపో మేనేజర్

మాసోత్సవాల్లో డ్రైవర్లకు కనీసం వాహనాలు ఏవిదంగా రోడ్డుపై తిప్పాలన్న అవగాహన కలుగుతుందన్నారు. ఇక్కడ అందించే సూచనలతో ఇందన మైలేజ్ ఏవిదంగా ఆదా చెయ్యవచ్చన్న అంశాలపైనే కాక ట్రాఫిక్ నిబందనలు తెలుసుకునే వెసులుబాటు కలుగుతుందన్నారు. నెల రజరిగే ఈ మసోత్సవాల్లో డ్రైవర్లు చాలా ముఖ్యమైన అంశాలు తెలుసుకోవడానికి వీలు కలుగు తుందన్నారు. సూపరిం డెంట్ పంపాపతి, బాలాంజినేయులు, ఎల్లప్ప, రఫీక్, ముస్తాక్ అహమ్మద్, ఎంఎస్ వాసులు, మహేశ్వరరెడ్డి, డ్రైవర్లు, మెకానికులు, కండెక్టర్లు, పాల్గొన్నారు.

# ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న బి.లీలావెంకటశేషాద్రి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** వృద్ధులు ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకటశేషాద్రి అన్నారు. గురువారం నగరంలో ఎంఎన్ రూరల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మన వృద్ధుల మరియు పిల్లల ఆశ్రమాన్ని ఆయన సందర్శించారు. వయోవృద్ధులకు ప్రభుత్వం రూ.4వేల పింఛన్ అందిస్తుందన్నారు. ఏమైనా సమస్యలుంటే 1500ద్వారా లీగల్ సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, ఎన్‌జీవో న్యాయవాది పాపారావు, ఆశ్రమం నిర్వహకులు ఇస్మాయిల్ పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా సూత్రాలు పాటిద్దాం... ప్రమాదాలను అరికడదాం

## – రోడ్డు భద్రత వారోత్సవాలను ప్రారంభించిన ఎంవిఐ
## – ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వాహన దారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా సూత్రాలు పాటిస్తే సురక్షితంగ అనుకున్న గమ్యానికి చేరుకోవచ్చని మోటర్ విహికల్ ఇన్స్పెక్టర్ ఎఎస్ఎన్ రెడ్డి అన్నారు. గురువారం రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానికి ఆర్టిసి బస్టాండ్‌లో డిపో మేనేజర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్టిసి, అద్దె డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రభుత్వం రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత సూత్రాలపై , ప్రమాదాలపై అవాహన కల్పించేందుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వాహన దారులు ప్రతి ఒక్కరు వాహనాలకు సంబంధించిన పత్రాలు, ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలన్నారు. ఇన్సూరెన్స్ ప్రతి ప్రతి ఒక్కరు నిర్లక్ష్యం వహిస్తారని, ఇన్సూరెన్స్ ప్రమాదాలు జరిగినప్పుడు ఆ కుటుంబానికి అండగా నిలుస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించలన్నారు. పిల్లలపై ప్రేమతో తల్లిదండ్రులు పరిమితికి మించి బరువు గల మోటర్ సైకిళ్ళన ఇప్పించడం, మైనర్ తీరక ముందే పిల్లలకు బైక్‌లు ఇవ్వడం వల్ల మీ చేతులా మీ పిల్లలను పోగొట్టుకున్నవారవుతారని అన్నారు. బైక్‌పై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెంట్ వాడాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడడం , మద్యం సేవించి వాహన నడపడం లాంటివి ప్రమాదాలకు దారితీస్తాయని అన్నారు. అద్దె బస్సుల డ్రైవర్లు మితిమీరిన వేగంతో బస్సులు నడుపుతున్నారనే ఆరోపణలు వచ్చాయని, ప్రతి ఒక్కరు డ్రైవర్ బాధ్యతగా రోడ్డు భద్రతా సూత్రాలు పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా సూత్రాలను పాటిస్తు రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు . అనంతరం డ్రైవర్లతో రోడ్డు భద్రతా సూత్రాల ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి డ్రైవర్లు, సిబ్బంది, తదితరులు పా ల్గొన్నారు.



రోడ్డు భద్రతపై ఆర్టిసి, అద్దె బస్సు డ్రైవర్లకు వివరిస్తున్న ఎంవిఐ ఎఎస్ఎన్ రెడ్డి

జాతీయస్థాయి చదరంగం పోటీలకు
# రిడ్జ్ పాఠశాల విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగర శివారులోని రిడ్జ్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి చదరంగం పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 17వతేదీ నుంచి 21వతేదీ వరకు రాష్ట్రంలోని కాకినాడ జిల్లాలో నిర్వహించే 13వ జాతీయ స్థాయి స్కూల్ కాంపిటీషన్ పోటీలకు రిడ్జ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రిశ్విత, మన్విత్, శ్రీకాంత్, జునిత్, దర్శిల్‌లు ఎంపికైనట్లు పాఠశాల సీఈవో గోపినాథ్, కో–సీఈవో సౌమ్యగోపినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం విద్యార్థులను అభినందించారు. అనంతరం పాఠశాల డీన్ రాజేంద్రన్, ప్రిన్సిపాల్ రాజ్‌కమల్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు చదువుతో సమానంగా అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామన్నారు. కోచ్ ఇమామ్‌హుసేన్‌తోపాటు వ్యాయమ ఉపాధ్యాయులు శ్రీనివాస్, నాగేంద్రలను ప్రత్యేకంగా అభినందించారు.

# రోడ్డు నియమాలు పాటిద్దాం... ప్రమాదాలను నివారిద్దాం

## డోన్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ టి.క్రాంతికుమార్


కరపత్రాలను విడుదల చేస్తున్న ఆర్‌టిఓ, సిఐటియు, ఏఐటియు నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్:** ప్రతి వాహనదారుడితో పాటు ప్రజలు సైతం రోడ్డు నియమాలు పాటించి, ప్రమాదాలను నివారించడానికి కృషి చేద్దామని డోన్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ టి.క్రాంతికుమార్ అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను ఈనెల 16వ తేది నుండి 15-2-2025వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా గురువారం డోన్ ఆర్‌టిఓ కార్యాలయం నందు సిఐటియు, ఏఐటియు నాయకుల చేతుల మీదుగా జాతీయ భద్రత మాసోత్సవాలకు సంబందించిన కరపత్రాలను విడుదల చేసినట్లు డోన్ ఆర్‌టిఓ టి.క్రాంతికుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి.శివరాం, బి.మద్దయ్య, ఎస్.మసూద్‌భాషా, ఆటో యూనియన్ నాయకులు అన్వర్, మధు, మౌలాలి, ట్రాక్టర్స్ డ్రైవర్ అండ్ ఓనర్ అసోసియేషన్ నాయకులు పి.వెంకటేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల అధ్యక్షులు ఎన్నిక

**కల్లూరు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ కల్లూరు, కల్లూరు రూరల్, ఓర్వకల్లు మండలాల అధ్యక్షుల ఎన్నిక గురువారం ఆదిత్య స్కూల్‌లో నిర్వహించారు. ఎన్నికల జిల్లా సహాయ రిటర్నింగ్ అధికారి గీతామాధురి, కల్లూరు పట్టణ, మండల రిటర్నింగ్ అధికారి కొట్టెచెన్నయ్య సమక్షంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. కల్లూరు అర్బన్-1 అధ్యక్షునిగా ఎన్.రామాంజనేయులు, ఓర్వకల్లు మండల అధ్యక్షునిగా ఎం.రఘురాముడు, కల్లూరు రూరల్ మండల అధ్యక్షునిగా ఎస్.మధుకుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జివిఎస్.నాగరాజు, పాణ్యం నియోజకవర్గ సమన్వయకర్త మద్దిలేటిరెడ్డి, కార్యవర్గ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి, కల్లూరు అర్బన్ మాజీ అధ్యక్షుడు ఎం.గంగాధర్, దిలీప్‌శర్మ, యువమోర్చా


ఎన్నికైన నూతన అధ్యక్షులు

నాయకులు రవితేజ, మదనమోహన్ ఆచారి, జగదీష్, రామక్రిష్ణ, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా పారువేట ఉత్సవాలు



పారువేట కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కొత్తపల్లిలో తాండవ మల్లేశ్వరస్వామి పారువేట ఉత్సవాలు గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను, అమ్మవార్ల విగ్రహాలను నందీశ్వరుడి పల్లకిలో కూర్చోబెట్టి మంగళ వాయిద్యాల మధ్య ఊరేగించారు. అనంతరం పారువేట గొర్రెను విడిచి కార్యక్రమాలను నిర్వహించారు. పారువేట గొర్రెను గ్రామానికి చెందిన శివ అనే యువకుడు పట్టుకొని విజేతగా నిలిచారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల టీడీపీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి ఆలయంలో ఉన్న స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారపురెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మిదేవి, నాగేశ్వరయాదవ్, లింగస్వామిగౌడ్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొబైల్ టవర్ల అభివృద్ధికి కృషి చేస్తాం

**– నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు**




**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నంద్యాల జిల్లాలో మొబైల్ టవర్ల అభివృద్ధికి కృషి చేస్తామని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. బీఎస్ఎన్ఎల్ కర్నూలు బిజినెస్ ఏరియా టెలికాం అడ్వైజరీ కమిటీ 2024-26 రెండేళ్ల మొదటి సమావేశం గురువారం నగరంలోని బీఎస్ఎన్ఎల్ భవన్‌లో నిర్వహించారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుతో కలిసి బైరెడ్డి శబరి హాజరయ్యారు. ఈ సందర్భంగా నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల పార్లమెంటులో టెలికాం సేవలను అభివృద్ధి చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం టెలికాం రంగానికి ఎంతో ప్రోత్సాహం అందిస్తుందన్నారు. నంద్యాల నియోజకవర్గలలో అన్ని ప్రాంతాలకు మొబైల్ సిగ్నల్ అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రోళ్ళపాడు ఇలాంటి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పర్యాటక ప్రాంతాలకు త్వరలో మొబైల్ టవర్లను ఏర్పాటు చేయించడానికి కృషి చేస్తానన్నారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కర్నూలు పార్లమెంటులో టెలికాం సేవలను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్‌కు, ప్రజలకు మధ్యవర్తిత్వం వహించి టెలికాం సేవలు అభివృద్ధి చేయడానికి కీలక పాత్ర వహించడానికి మంచి అవకాశం లభించిందన్నారు. అనంతరం కొత్తగా నియమించబడిన టీఏసీ మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ రమేష్, డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజేశ్వరరావు, ఐఎఫ్ఏడీ శ్రీలత, ఏజీఎం ఆపరేషన్ శ్రీనివాసరావు, ఏజీఎం అడ్మిన్ శ్రీనునాయక్, ఏజీఎం డోన్ నారాయణస్వామి, చంద్రశేకర్, మురళీక్రిష్ణ, జాన్సన్ పాల్గొన్నారు.

# పెన్షన్ దారుల పత్రాలు తనిఖీ చేసిన వైద్య బృందం



పార్నపల్లి గ్రామంలో పింఛన్లు తనిఖీ చేస్తున్న వైద్య బృందం

**బండి ఆత్మకూరు రూరల్ ,మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలతో ప్రభుత్వం నుండి పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులను వైద్యా విశాఖ అధికారులు గురువారం తనిఖీ చేపట్టారు. తనిఖీ కోసం ప్రభుత్వం నియమించిన అనంతపురం జిల్లాకు చెందిన ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ పవన్ కుమార్ తో పాటు డాక్టర్. నాగార్జున రెడ్డి నేతృత్వంలోని వైద్య బృందం మండల ఎంపీడీవో దస్తగిరి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్ డాక్టర్ భావనారెడ్డిలతో కలిసి పలు గ్రామాలను సందర్శించి తనిఖీలను చేపట్టారు. లింగాపురంలో ఐదు మంది పార్నపల్లిలో 5 మంది ఏ కోడూరులో ఒకరు ఈర్నపాడులో ఇద్దరు, కడమలకాల్వ లో ఇద్దరు, సింగవరంలో ఇద్దరు, చిన్నదేవలాపురంలో ఒకరు, సంత జూటూరు లో ఒకరు,పెద్దదేవలాపురంలో ఒకరు చొప్పున 23 మంది 15వేల రూపాయలను పెన్షన్ల రూపంలో పొందుతున్నారు. పెన్షన్లు పొందుతున్న వ్యక్తులు కేవలం మంచాలకే పరిమితమై పెన్షన్లు తీసుకుంటున్నారా లేక ప్రభుత్వానికి టోపీ వేస్తూ అక్రమంగా పెన్షన్లు పొందుతున్నారా అనే విషయంపై వైద్య బృందం తనిఖీలు నిర్వహించి లబ్ధిదారుల వద్ద ఉన్న ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. పెన్షన్లు పొందుతున్న వ్యక్తులందరూ సొంత పనులు చేసుకోలేని పరిస్థితుల్లో మంచాలకే పరిమితమై పెన్షన్లు పొందుతున్నారని విషయాన్ని అధికారులు గుర్తించారు మరికొందరు వెన్నుపూసలు కోల్పోయి నడవలేని స్థితిలో కూడా ఉన్నారని విషయాన్ని వైద్య బృందం గుర్తించింది. తనిఖీలు చేపట్టిన అనంతరం వైద్య బృందం ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లుగా తెలుస్తోంది. వైద్య బృందం చేపట్టిన తనిఖీలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి దస్తగిరి బండి ఆత్మకూరు నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్యాధికారులు భావన రెడ్డి కిరణ్ కుమార్ కోఆర్డినేటర్ కిరణ్ తో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు మహిళా పోలీసులు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించండి



పోస్టర్లు విడుదల చేస్తున్న కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** రహదారి భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు–2025కు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో విద్యార్థులు, ప్రజలు, వాహనదారులను భాగస్వామ్యులను చేయాలన్నారు వాహనాలు నడిపే సమయంలో పాటించాల్సిన నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులకు సంబంధించి బ్లాక్ స్పాట్స్ గుర్తించి క్లియర్ చేయడంతోపాటు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అదనపు ఎస్పీ అడ్మిన్ హుసేన్‌పీరా, ఉపరవాణా కమిషనర్ శాంతకుమారి, డీఆర్‌వో వెంకటనారాయణమ్మ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి : సీఐ




**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని, మీరు చేసే చిన్న పొరపాటు వలన మీ కుటుంబంలో, ఇతరుల కుటుంబాల్లో ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని వన్‌టౌన్ సీఐ సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలలో భాగంగా నంద్యాల ఆర్టీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రోడ్డు రవాణా సంస్థకు చెందిన డ్రైవర్లు, సిబ్బందికి రహదారి భద్రత నిబంధనల గురించి వివరించారు. జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా రోడ్డు ప్రమాదాలపై సూచనల మేరకు స్కూల్, కళాశాల, ముఖ్య కూడలిలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందులో భాగంగా ప్రతి రోజు జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలిసింగ్‌లో భాగంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఎస్పీ చర్యలు చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ భాదితుడికి రూ.20 వేల ఆర్థిక సహాయం



**హాలహర్వి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన హాలహర్వి కి చెందిన నాగరాజు అనే యువకుడికి కిడ్నీలు దెబ్బతినడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మెరుగైన చికిత్స కోసం అతని దగ్గర డబ్బులు లేక నిస్సాహయ స్థితిలో ఉండడంతో బాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయ కులు చెన్న బసప్ప ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు నాగన్న గౌడ్,శివప్ప గౌడ్,రవి, తిప్పయ్య స్వామి,సదానంద గౌడ్,వీరభద్ర గౌడ్,సుగప్ప గౌడ్ లు కలిసి తలా ఇంత చేయూత అందించి 20 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిడ్నీ ఫెయిల్యూర్ అయి చికిత్స చేయించుకువడానికి స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న నాగరాజు కు వైసిపి నాయకులు చేయూత అందించడంతో ప్రజలు వారిని అభినందించారు. రామరాజు,నాగరాజు,సోమన్న గౌడ్, గోవర్ధన్, కృష్ణ మూర్తి, మారేష్,అమ్రేష్ గౌడ్,బసవన్న గౌడ్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

# పండుగకు అక్క దగ్గరికి వచ్చి ప్రాణాలు పోగొట్టుకున్న మహిళ



**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగకు అక్క దగ్గరికి వచ్చి ఓ మహిళ ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటన బండి ఆత్మకూరులో జరిగింది. బంధువులు తెలిపిన వివరాలు మేరకు బనగానపల్లె గ్రామానికి చెందిన పసుపుల రాజేశ్వరి(60) అనే మహిళ సంక్రాంతి పండుగ సందర్భంగా తన సోదరి అయిన పసుపుల లక్ష్మీదేవి ఇంటికి నాలుగు రోజుల క్రితం బండి ఆత్మకూరుకు వచ్చింది. సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో అక్కచెల్లెళ్లతో రాజేశ్వరి ఆనందంగా గడిపింది. బుధవారం రాత్రి రాజేశ్వరికి మూర్ఛతో పాటు అకస్మాత్తుగా గుండె నొప్పి కూడా రావడంతో గమనించిన బంధువులు 108 కి ఫోన్ చేసి అంబులెన్స్ ను బండి ఆత్మకూరుకు రప్పించారు. అంబులెన్స్ లోని సిబ్బంది ఆమెను పరీక్షలో నిర్వహించే సమయంలో రాజేశ్వరి అప్పటికే మృతి చెందినట్లు సిబ్బంది నిర్ధారించాలని తెలిపారు. పండగ కోసం వచ్చిన రాజేశ్వరి ఆకస్మికంగా మృతి చెందడంతో బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. రాజేశ్వరి మృతదేహాన్ని బనగానపల్లెకు తరలించి, గురువారం అక్కడే అంత్యక్రియలు నిర్వహించినట్లు బంధువులు తెలిపారు.ఆమె మృతి పట్ల గ్రామస్తులందరూ విచారణ వ్యక్తం చేశారు.

# విభిన్న ప్రతిభావంతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

**– కుడా చైర్మన్ సోమిసెట్టి వెంకటేశ్వర్లు**



వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** విభిన్న ప్రతిభావంతులను కూటమి ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సహిస్తుందని కుడా చైర్మన్ సోమిసెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 20వతేదీన నిర్వహించే జిల్లా స్థాయి పోటీలకు సంబంధించిన గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమిసెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దివ్యాంగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం పెన్షన్‌ను పెంచిందన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ పోటీల్లో దివ్యాంగులు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లప్ప, రవి, నాగేంద్ర, రామక్రిష్ణుడు పాల్గొన్నారు.

# రైతులు సంబరాలతో జరుపుకునే పండుగే సంక్రాంతి

– బండలాగు ఎద్దుల పోటీలను ప్రారంభించిన నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** రైతులు ప్రతి గ్రామంలో సంబరాలతో జరుపుకునే పండుగ ఏదైనా ఉందంటే అది సంక్రాంతి పండుగనేనని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. పగిడ్యాల మండల పరిధిలోని పడమర ప్రాత కోట గ్రామంలో శ్రీ అన్నపూర్ణ కాశీశ్వర, నందీశ్వర స్వామివార్ల తిరునాల సందర్భంగా గ్రామంలో దేవాలయ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ రాష్ట్ర స్థాయి ఎద్దుల బండలాగు పోటీలను నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతులను ఉత్తేజ పరచడానికి, ఉత్సాహపరచడానికి ఎద్దుల పోటీలు దోహదపడతాయని, రైతు బంగుంటేనే రాష్ట్ర సుభిక్షంగా ఉంటుందని అన్నారు. గ్రామ పెద్దలు, దేవాలయ కమిటీ వారు ఎద్దుల పోటీలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని ఇలాంటి పోటీలు రైతుల కొరకు ఇంకా నిర్వహించాలని, కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం, రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఎద్దుల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్యను, మాంఢ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డిలను దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సురేంద్రనాథ్‌రెడ్డి, ఎర్ర వెంకటరెడ్డి, డాక్టర్ నాగశేషులు, బళ్ళారి శ్రీనివాసులు నాయుడు, మహేశ్వరరెడ్డి, బాలీశ్వరగౌడ్, జేసీబీ శంకర్, అల్లి హుసేన్, వెంకటేశ్వర్లు, దత్తపుత్రుడు, తదితరులు పాల్గొన్నారు.


చర్ణకోల పట్టి ఎద్దుల పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య

# హత్యాయత్నంపై ఆర్యవైశ్యుల ఆగ్రహం


డిఎస్‌పి శ్రీనివాసులుకి వినతిపత్రం ఇస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** డోన్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్‌పై జరిగిన హత్యాయత్నంపై డోన్ ఆర్యవైశ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని అమ్మవారిశాల నుండి పాతబస్టాండ్ మీదుగా డిఎస్‌పి కార్యాలయం వరకు ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి డోన్ డిఎస్‌పి శ్రీనివాసులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్‌పై ఈనెల 6వ తేది జరిగిన కారు ప్రమాదంలో ఆయనకు స్వల్పగాయాలైయ్యాయని, కారు ప్రమాదం కొందరు కావాలనే చేశారని, ఇప్పటికే అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసిందన్నారు. కారు ప్రమాదం ఉద్దేశ్యపూర్వకంగా జరిగిందని, హరికిషన్‌ను హత్య చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతోనే ప్రమాద దృశ్యాలు సిసి కెమెరాలో కనిపిస్తున్నాయనీ, ఈ హత్యాయత్నంలో ఉన్న వారు ఎంతటివారైనా ఉపేక్షించకుండా కఠినంగా శిక్షించాలని కోరారు. అనంతరం డిఎస్‌పి శ్రీనివాసులు స్పందిస్తూ ఇలాంటి సంఘటన జరగడం విచారకరమని, ఇప్పటికే విచారణ చేపట్టామని, విచారణలో దోషులుగా ఎవ్వరైనా, ఎంతటివారినైనా విడిచిపెట్టేదిలేదని, వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కోట్రికే ఫణిరాజ్, సిఎం శ్రీనివాసులు, ఓంప్రకాష్, ఎన్‌ఎల్.మధు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# యాగంటి చేరుకున్న శ్రీ ఉమామహేశ్వరులు


యాగంటి చేరుకున్న ఉమామహేశ్వరులు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ఎర్రమల కొండల్లో వెలిసిన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి సంక్రాంతి పర్వదినం సందర్భంగా కొండపై నుంచి పల్లకిలో బయలుదేరి పాతపాడు, మీరాపురం, యాగంటిపల్లె, మాదాసుపల్లె గ్రామాలలో పారువేట కార్యక్రమాన్ని ముగించు కొని గురువారంనాడు యాగంటి క్షేత్రానికి చేరుకున్నారు. గ్రామాలకు ఉమామహేశ్వరులు పల్లకిలో రావడంతో ఆయకట్టు గ్రామాల ప్రజలు భక్తి శ్రద్ధలతో పల్లకిని మోస్తూ నందికోళ ఉత్సవం చేస్తూ భక్తిశ్రద్ధలతో స్వామి వారి ఉత్సవ విగ్రహాలను దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

# గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

– ప్రైవేటు వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కొండెపోగు చిన్న సుంకన్న

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** ఆటల్లో పాల్గొనే క్రీడాకారులు క్రీడలను క్రీడాస్ఫూర్తిగా తీసుకొని వారు ఆటల్లో ప్రదర్శించాలని, అలాగే గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని ప్రైవేటు వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కొండెపోగు చిన్న సుంకన్న అన్నారు. గురువారం పగిడ్యాల మండల పరిధిలోని పడమర ప్రాత కోట గ్రామంలో సంక్రాంతి తిరునాల సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని కబడ్డీ కూత కూసి క్రీడాకారులను ఉత్తేజప రిచారు. అనంతరం కొండెపోగు చిన్న సుంకన్నను, డాక్టర్ చంద్రశేకర్, నాగన్న మెడికల్ ల్యాబ్‌వారిని కబడ్డీ నిర్వహణ కమిటీ, గ్రామ పెద్దలు దుశ్శాలువతో వారిని ఘనంగా సన్మానించారు. గ్రామస్థులు మాట్లాడుతూ మా గ్రామ క్రీడాకారులకు దుస్తులను పంపిణీ చేయడం సంతోషించదగ్గ విషయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# రాంకో సిమెంట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ వారి ఆదేశాల మేరకు క్షయవ్యాధి నిర్మూలన దిశగా ప్రచార కార్యక్రమంలో భాగంగా కొలిమిగుండ్ల మండలంలోని కొలిమిగుండ్ల గ్రామంలో రాంకో సిమెంట్ యాజమాన్యం వారు గురువారంనాడు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డా. శశిధర్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 141 మంది గ్రామ ప్రజలు వైద్య సేవలు వినియోగించుకున్నారు. రోగులకు రెండు నెలలకు సరిపడే మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు డక్టర్లు తెలిపారు. ఆరోగ్యంపట్ల తీసుకోవలసిన పలు జాగ్రత్తలను రోగులకు సూచించారు. వ్యాధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైన్స్ జి.ఎం అజ్మల్ అహ్మద్, మైన్స్ డి.ఎం జియాలని నాయుడు, నరేష్ , డాక్టర్ శశిధర్, సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ


చెక్కులు అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వచ్చిన చెక్కులను గురువారంనాడు రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రకాల అనారోగ్య సమస్యలతో ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్న పేదల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. జబ్బులకు చికిత్స చేసుకునేందుకు డబ్బులు లేక అప్పులు చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారని అటువంటి వారికి బాసటగా నిలవడానికి వారి ఆసుపత్రి బిల్లులకు ప్రభుత్వం అండగా ఉండి సహాయాన్ని అందజేస్తున్నారని తెలిపారు.

# కార్యకర్తలకు అండగా తెలుగుదేశం పార్టీ : ఎమ్మెల్యే


ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే జయసూర్య

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కార్యకర్తలకు, పేదవారికి ఆపదలో పెద్దన్నగా తోడుగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. గురువారం పగిడ్యాల మండల పరిధిలోని ప్రాతకోట, లక్ష్మాపురం గ్రామాల్లో తెలుగు శివలక్ష్మమ్మకు రూ.37,219 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును, లక్ష్మాపురం పెద్దమాలిక్ బాషకు రూ.61,608 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును వారికి అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, ఆపదలో ఉన్నవారికి సహాయం అందించడంలో కూటమి ప్రభుత్వం, చంద్రబాబు పాలనలో ముందుంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సురేంద్రనాథ్‌రెడ్డి, ఎర్ర వెంకటరెడ్డి, డాక్టర్ నాగశేషులు, బళ్ళారి శ్రీనివాసులు నాయుడు, మహేశ్వరరెడ్డి, బాలీశ్వరగౌడ్, జేసీబీ శంకర్, అల్లి హుసేన్, వెంకటేశ్వర్లు, దత్తపుత్రుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం


క్రి కెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఏఎస్సై శివరామిరెడ్డి

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** కీశే. టి.గంగ స్మారకార్థం ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను వెల్దుర్తి నందు గురువారం వెల్దుర్తి ఏఎస్సై శివరామిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ మా మిత్రుడు టి.గంగ స్మారకార్థం ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన జట్లకు సురేష్ లెవెన్ టీం, 2000-2001 పదవ తరగతి పూర్వ విద్యార్థులు మొదటి బహుమతి రూ.20వేలు, రెండవ బహుమతి రూ.10వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నరసింహులు, శ్రీను, నిర్వహకులు పాల్గొన్నారు.

# రాత్రికి రాత్రి చెరువులో పాతిన రాళ్లు..

**ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సిపిఎం నాయకులు..**
**చెరువులో పాతిన రాళ్లను తొలగించిన అధికారులు..**



చెరువులో పాతిన రాళ్లను తొలగిస్తున్న అధికారులు

**ఆలూరు, మేజర్ న్యూస్ :** ఆలూరు చెరువు కబ్జాలకు గురవుతుందని ఎన్నిమార్లు ఇరిగేషన్ అధికారులకు విన్నవించినా వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో గత రెండు రోజుల క్రితం రాత్రికి రాత్రి చెరువులో అధికార పార్టీకి చెందిన నాయకులు రాళ్ల పాతి చెరువును తెలియని వారికి అమ్మేయాలని పన్నాగం పన్నారు. అయితే వామపక్ష నాయకులు, ఇతర పార్టీ నాయకులు చెరువు కబ్జాపై జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లడంతో వారు హుటాహుటిన వచ్చి చెరువులో పాతిన రాళ్లను తొలగించారు. అయితే ఇది అధికా రుల పర్యవేక్షణ,నిర్లక్ష్య లోపమే కారణమని ఎమ్మెల్యే విరుపాక్షి సిపిఎం నాయకులు పి.హనుమంతు, షాకీర్‌లు అన్నారు. గురువారం ఆలూరు చెరువులో కబ్జాల కొరకు బండ రాళ్లు పాతిపెట్టిన వాటిని తొలగించేందుకు వచ్చిన మైనర్ ఇరిగేషన్ డిఈచెన్నకేశవ నాయక్, జెఈ ఫణి కుమార్ ఆలూరు చెరువును మరల కబ్జాలకు గురికా కుండా శాశ్వత పరిష్కారం చేపట్టాలని సిపిఎం నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 155.73ఎకరాల ఆలూరు చెరువు క్రింద 300ఎకరాలు పంట సాగు అయ్యేవని వర్షాలు లేక ఆలూరు చెరువు పూర్తిగా ఎండిపోవడంతో గతంలో వైసీపీ నాయకులు దాదాపు 3 ఎకరాలకు పైగా కబ్జా చేసి ప్లాట్ లు వేయడానికి ప్రయత్నించారని నాడు అడ్డుపడ్డ టీడీపి నాయకులు ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారుకూడా రాళ్లు పాతి కబ్జా చేయాలని చూశారని తెలిపారు. అలాగే చెరువులో ఇటుక బట్టీలకు,కాంట్రాక్టర్లు గ్రావెల్ కోసం చెరువును యధేచ్ఛగా తోడేస్తున్న ఇరిగేషన్ అధికారులు ఒకరిపై కూడా కేసులు నమోదు చేయలేదని అన్నారు. ఇప్పటి కైనా కబ్జా చేసిన వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే చెరువును సమ్మర్ స్టోరేజ్‌గా మార్చి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తొలగించాలన్నారు. దీనిపై డి.ఈ.ఈ చెన్నకేశవ నాయక్ స్పందిస్తూ ఆలూరు చెరువు అన్యాక్రాంతం కాకుండా చూస్తామని కబ్జా దారులపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ గోవింద్ సింగ్, సిఐ వెంకటచలపతి లకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అలాగే చెరువు చుట్టూ కంచె వేయడానికి ప్రతిపాదనలు పంపామని అన్నారు. కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ జె.ఈ ఫణి కుమార్, విఆర్ఓ మహేంద్ర,సర్వేయర్ నాయక్,విఆర్ఏ లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : ఏపీటీఎఫ్



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు బి. మాధవస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి. శ్రీనివాసులు నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారిని డిమాండ్ చేశారు. గురువారం డీఈవో పి. జనార్దన్ రెడ్డిని కలిసి ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించి మెమోరాండం సమర్పించారు. బనగానపల్లె జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తెలుగు పాఠశాల సహాయకులుగా పనిచేసిన కె. రాజునాయక్ కు సస్పెన్షన్ అనంతరం నియామక ఉత్తర్వులు ఉమ్మడి కర్నూలు జిల్లా నోడల్ అధికారి,కర్నూలు జిల్లా డీఈఓ ద్వారా అందినప్పటికిని వాటి అమలు చేయడంలో జాప్యము జరుగుతున్నదని,కావున రాజు నాయక్ పునర్ నియామకం ఉత్తర్వులను జారీ చేయవలెనని కోరారు. అలాగే అదే పాఠశాలలో సర్వీస్ నిబంధనలకు విరుద్ధంగా సీనియర్ పాఠశాల సహాయకులు అయిన ఎ. యాగంటిప్ప ను కాదని జూనియర్ పాఠశాల సహాయకులు డి.నాగరాజు కు పూర్తి అదనపు బాధ్యతలతో ప్రధానోపాధ్యాయులుగా నియమించడం సరైనది కాదని, సీనియార్టీ ప్రాతిపదికన సీనియర్ పాఠశాల సహాయకులకు ప్రధానోపాధ్యాయులుగా నియమించవలెనని కోరడమైనది. అలాగే బేతంచర్ల మండలం విద్యాశాఖాధికారి – 2 నియామకంలో సర్వీస్ నిబంధనలకు విరుద్ధంగా సీనియర్ ప్రధానోపాధ్యాయులు ఐన మండల కేంద్రమైన బేతంచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.టి. అబ్రహం ని కాదని మండల కేంద్రానికి దూరంగా ఉన్న యంబాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖాధికారి – 2 గా బాధ్యతలు అప్పగించడం సరైనది కాదని వారు ఆరోపించారు. సీనియర్ ప్రధానోపాధ్యాయులైన సి.టి. అబ్రహం ని ఎంఈఓ – 2 గా నియమించాలని అలాగే జిల్లాలో డోన్, నంద్యాల డివిజన్ల ఉప విద్యాశాఖాధికారుల పోస్టులు ఖాళీగా ఉండడంవల్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని వీటిని సత్వరమే భర్తీ చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని డీఈవో ను కోరారు.

## తహశీల్దార్‌కు గ్రామస్తుల వినతి..!

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మారందొడ్డి గ్రామస్తులు గురువారం తహశీల్దార్ కు వినతి పత్రం అందించారు. గ్రామంలో సర్వేనెంబర్ 310లో గత 15 సంవత్సరాల క్రితం జన నివాసాలు ఏర్పాటు ఇసుకొని జీవనం సాగిస్తున్నారు. అందులో డ్రైనేజీ వ్యవస్థ లేని కారణంగా అక్కడ నివసిస్తున్న జనాలు పూర్తిగా మురుగు దుర్గంధంలో నివసిస్తున్న వీరికి గ్రామ సర్పంచ్ తాత్కాలిక డ్రైనేజీ ఏర్పాటు చేయగా ఇది గమనించిన భూ యజమానులు బుధవారం జేసిబి సాయంతో తాత్కాలిక డ్రైనేజీని పూడ్చడం జరిందని తహశీల్దార్లు తెలిపారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలను సున్నితంగా పరిష్కరించుకోవాలని సూచించారు. స్థలాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భర్త రాఘవేంద్ర, జిక్రియాభాషా, పెద్ద సోమప్ప, పాండు, మద్దిలేటి, మధు,సుంకులమ్మ,నరసింహుడు,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్ కు వినతి పత్రం అందిస్తున్న మారందొడ్డి గ్రామస్తులు

## కురువలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి



**గడివేముల,మేజర్‌న్యూస్ :** కురువ కులస్తులు ఉన్నత చదువులు చదివి సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని కురువ సంఘం కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంకె రంగస్వామి అన్నారు. గురువారం నాడు పాణ్యం నియోజకవర్గం మండల కేంద్రమైన గడివేములలో కురువ సంఘం డైలీ క్యాలెండర్ను కురువ కులస్తుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురువ కులస్తులు అనాదిగా గొర్రెలు మేకలు మేపుకుంటూ కొండలు గుట్టలలో తిరుగుతూ సంచార జీవనం గడిపే వారని ఆయన గుర్తు చేశారు. నేటి సమాజంలో ప్రస్తుత కురువ కులస్తుల యువతి యువకులు చదువుకు ప్రాధాన్యత ఇచ్చి ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. నేటి రాజకీయ పార్టీలు కురవ కులస్తుల ఐక్యతను గుర్తించి ఆర్థికంగా సామాజి కంగా అభివృద్ధి చెంది ఉన్న కొంతమంది కురువ కులస్తుల యువతను చట్టసభల్లో రాణించుటకు రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నాయని ఆయన తెలియజేశారు. కురువ కులస్తుల ఐక్యత కు నేటి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు నిదర్శనమని ఆయన అన్నారు. అలాగే కురువకుల స్తుల మహిళ అయిన సవితమ్మకి మంత్రి పదవి ఇచ్చి కురువల ఐక్యతను తెలుగుదేశం పార్టీ గుర్తించిందని తెలిపారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంకే రంగస్వామితో పాటు శ్రీశైలం కురువ సత్రం కోశాధికారి వెంకటేశ్వర్లు, కురువ సంఘం నాయకులు బాల తిమ్మయ్య, బిలకల గూడూరు గ్రామానికి చెందిన ఎం శ్రీనివాసులు, టక్కు సుబ్బరాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాపారాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి – సిఐ




మాట్లాడుతున్న సీఐ హనుమంతు నాయక్

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబందనలు పాటించాలని కోవెలకుంట్ల సీఐ హనుమంతు నాయక్ సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా కోవెలకుంట్ల ఆర్టీసీ డిపోలో డ్రైవర్లకు ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ డ్రైవర్ ఏకాగ్రతతో బస్సును నడపాలని, బస్సుల్లో అధిక సంఖ్యలో ప్రమాణీకులు ఉంటారని, వారందరి ప్రాణాలు డ్రైవర్ చేతుల్లో ఉంటాయని, వారు జాగ్రత్తగా బస్సులను నడపాలని అన్నారు. ప్రయాణికులు ఎంతో నమ్మకంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయరాదని అన్నారు. డీఎం తిరుపతయ్య మాట్లాడుతూ ఈ భద్రతా వారోత్సవాలు వచ్చే నెల 15వ తేదీ వరకు కొనసాగుతాయని, ప్రయాణీకులు తమ సూచనలు, సలహాలు అందించాలని అన్నారు. ప్రతి డ్రైవర్‌కు ఎప్పటికప్పుడు శిక్షణలతో పాటు రోడ్లపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా బస్సులు నడపాలని అన్నారు. ఎస్ఐ మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

## బాచేపల్లెలో పూజలు అందుకున్న అహెూబిలేశ్వరులు



పూజలు అందుకుంటున్న ఉత్సవ పల్లకి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** అహెూబిల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పారువేట ఉత్సవ పల్లకి బాచేపల్లెగ్రామంలో పూజలు అందుకుంది. కనుమనాడు ప్రారంభమైనపారువేట ఉత్సవాలు మొదటిగా స్వామి పల్లకి బాచేపల్లె గ్రామం చేరుకుంది. గ్రామ శివారులకు చేరుకోగానే గ్రామ పెద్దలు, గ్రామాధికారులు మేళతాళాలతో స్వాగతం పలికారు. గురువారం ఉదయమే స్వామివారు ఆయా తెలుపులపై ఆశీనులై భక్తుల నుండి పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా పల్లకిలో కొలువుదీరిన శ్రీ జ్వాల నరసింహ స్వామి, శ్రీ ప్రహ్లాద వరద స్వామి లను దర్శించుకుని పూజలు చేశారు. గ్రామంలో తిరుణాల వాతావరణం నెలకొంది.

# కబడ్డీ ఆడిన ఎమ్మెల్యే బీవీ




కబడ్డీ ఆడుతున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర పురస్కరిం చుకొని నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. స్థానిక బాలికల కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి, క్రీడాకారులను పరిచయం చేసుకొని, కబడ్డీ ఆడుతూ పోటీలను ప్రారంభించారు. కూత పెట్టి ఆయన కోర్టులోకి దిగి కబడ్డీ కబడ్డీ అంటూ మైదానంలో జోష్ పుట్టించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ గ్రామీణ క్రీడా కారులను ఎల్లప్పుడూ తాము ప్రోత్సహిస్తామన్నారు. రాష్ట్రంలో నుండి వివిధ ప్రాంతాల నుండి కబడ్డీ పోటీలకు రావడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ ఆర్గనైజర్లు, టీడీపీ నాయకులు, పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో అకస్మీక తనిఖీ



**గడివేముల, మేజర్ న్యూస్ :** గడివేముల తహసిల్దార్ కార్యాలయంలో గురువారం నంద్యాల ఆర్డీవో సి. విశ్వనాథ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం తహసీల్దార్,ఉప తహసీల్దార్, సర్వేయర్స్, వి ఆర్ ఓలు, మరియు సిబ్బందితో సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సి విశ్వనాథ్ మాట్లాడుతూ. రెవెన్యూ సిబ్బంది గ్రామాలలో రెవిన్యూ సదస్సులు, రీసర్వే గ్రామసభలు, పీ జి ఆర్ ఎస్, లందు వచ్చిన అర్జీలపై పరిష్కరించాల్సిన విధి విధానాలను తెలియజేశారు. అలాగే రెవెన్యూ సిబ్బంది గ్రామాలలో రెవిన్యూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

# శనగ పంటలో కోత ప్రయోగం..!

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండలంలోని పోలకల్ గ్రామంలో గురువారం శనగ పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఈప్రయోగంలో శనగ పంట ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనకింద ఎన్నికావడం జరిగిందని అర్థం గణాంక అధికారి ఆదినారాయణ తెలిపారు. ఈ క్రమంలో మొదటి పంటకోత నందు 5X5 కొలతల ప్రకారం ప్రయోగం నిర్వహించగా 2.810 కేజీల శనగ విత్తనాలు రావడం జరిగినది. ఎకరాకు 4.50 క్వింటాళ్ల శనగ దిగుబడి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఎంపిఈఓ వెంకటేశ్వర్లు, విఏఎలు ఆఫ్రిన్, ఊర్మిళ గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

# గోకులం షెడ్లకు బిల్లులు మంజూరు చేయండి



**పాములపాడు,మేజర్ న్యూస్ :** మినీ గోకులం షెడ్లుబిల్లులు మంజూరు చేయాలని మండల పరిధిలోని మిట్టకందల గ్రామానికి చెందిన రైతులు వెంకటేశ్వర్లు పెద్ద యాకోబులు ఎంపీడీవో చంద్రశేఖర్ ను కోరారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోతో మాట్లాడుతూ 2019 సంవత్సరంలో ఫిబ్రవరి రెండో తేదీన మినీ గోకులం షెడ్లు మంజూరు అయ్యాయని అన్నారు నిర్మాణం పూర్తయిన వెంటనే బిల్లులు చెల్లిస్తామని అప్పుడున్న అధికారులు చెప్పారని 90 వేల రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ్మ చేశారని ఇంకా లక్ష రూపాయలు చెల్లించాల్సి ఉందని వాపోయారు. ప్రస్తుతం ప్రభుత్వం మినీ గోకులం షెడ్లు నిర్మించుకున్న రైతులకు బిల్లులు చెల్లిస్తుందని అయితే తమ పేర్లు వాటిలో ఎందుకు రాలేదని ఎంపీడీవో ని అడిగారు ఈ విషయంపై ఎంపీడీవో మాట్లాడుతూ పశు వైద్యాధికారిణి నీ కలవాలని రైతులకు సూచించారు నేను కూడా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు.

# కుష్టు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి


కుష్టి వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

**గూడూరు, మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధి నివారణ దినోత్సవంలో భాగంగా పట్టణంలో గురువారం స్థానిక వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి, లెప్రసీ సర్వే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ షఫియా మాట్లాడుతూ ప్రజలందరూ కుష్టి వ్యాధిపై అవగాహన కల్పిస్తున్నారు. శరీరంపై రాగి రంగు మచ్చలు, కనుబొమ్మలపై వెంట్రుకలు లేకపోవడం, మచ్చలపై చెమటలు పడకపోవడం, కాళ్ళు, చేతుల్లో నరాల బలహీనత ఉండటం, స్పర్శ వంటి లక్షణాలతో బాధపడుతున్న రోగులకు ప్రభుత్వం మెరుగైన చికిత్సను ఉచితంగా అందిస్తుంది అన్నారు. కుష్టి వ్యాధి ప్రమాదకరం కాదని దానికి అవసరమైన చికిత్స మందులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష, సూపర్వైజర్ కృష్ణారెడ్డి,, రామకృష్ణయ్య, నారాయణ, శాంతకుమారి, రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలి-డిఎల్‌డీఓ శివారెడ్డి


సచివాలయ రికార్డ్సులను పరిశీలిస్తున్న డిఎల్‌డీఓ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎంఎస్ఎంఈ సర్వే,ఎన్ఆర్ఐ,ఏపి,మిస్సింగ్ సిజన్ సర్వేలను,హౌస్‌హోల్డ్ జియో ట్యాగింగ్‌లను సచివాలయాల సిబ్బంది తమ క్లస్టర్ పరధిలో పకడ్బందిగా నిర్వహించాలని నంద్యాల డివిజనల్ అభివృద్ధి అధికారి శివారెడ్డి సూచించారు.చాగలమర్రి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో సచివాలయాలల ఇంజనీరింగు సహాయకుల, వెల్ఫేర్ సహాయకులు,ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.సర్వేలలో పాల్గొనకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం 3,4 సచివాలయాలను తనిఖీలు చేసి వివిధ రికార్డులను పరిశీలించి,తగు సూచనలు,సలహాలు అందజేసారు.ఈఓఆర్‌డి తాహెర్‌హుస్సేన్,పంచాయితీ కారదర్సులు, సచివాలయాల సిబ్బంది,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ ఎస్. రంగాపురం విఓఏ ఆత్మహత్యాయత్నం

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాతబస్టాండ్ లో ధర్నా - స్తంభించిన ట్రాఫిక్**

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన వివోఏ వెంకటగిరి లక్ష్మీదేవి గురువారం వెలుగు కార్యాలయం ఎదుట పేడ రంగు త్రాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి వివోఏగా తొలగించారని ఆవేదనతో ఆత్మహత్యాయత్నం చేసుకుందని ఆయా గ్రామాల వివోఏలు తెలిపారు.గమనించిన ఆర్ కొత్తపల్లె గ్రామానికి చెందిన దస్తగిరమ్మ, బుక్కపురం గ్రామానికి చెందిన గురు అనే వివోఎలు స్పందించి స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే వెలుగు కార్యాలయంలో వివోఎలతో సమావేశం ఉన్న ఏపీఎం,సిసిలు, సిబ్బంది ఆత్మహత్యాయత్నం విషయం తెలిసినప్పటికీ కనీసం స్పందించకపోవడం దారుణమని ఆయా గ్రామాల వివోఎలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాతబస్టాండ్ లో ధర్నా :** వెలుగు కార్యాలయం ఎదుట ఆర్ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన వెంకటగిరి లక్ష్మీదేవి పేడ రంగుతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో సిపిఎం పార్టీ నాయకులు ఎల్లయ్య ,వైబి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మధు శేఖర్ ఆధ్వర్యంలో సుమారు అరగంటకు పైగా పాత బస్టాండ్ లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలుగు ఏపీఎం మధు సుదర్శన్ గౌడ్ సమాచారంలేకుండా గ్రామసభ ఆమోదం లేకుండా విధుల నుంచి అన్యాయంగా తొలగించడంతో ఆవేదనకు గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని బాధితురాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలలోని వివోఏలను అన్యాయంగా తొలగిస్తున్నారని అన్నారు. వెలుగు ఏపీఎం రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి తొలగించడం దారుణమని అన్నారు. కావున వెలుగు ఏపీఎంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సుమారు అరగంటకు పైగా నడిరోడ్డుపై ధర్నా చేయడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు ధర్నా వద్దకు వచ్చి ధర్నా విరమింపచేయాలని కోరినప్పటికీ వినకపోవడంతో ఎస్.ఐ.రమేష్‌బాబు వెలుగు అధికారులపై వ్రాతపూర్వకంగా ఫిర్యాదుచేస్తేకేసు నమోదుచేస్తామనిచెప్పడంతోధర్నా విరమించారు.

# ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల చట్టంపై స్పష్టతను ఇవ్వండి

- తెలుగు మాధ్యమాన్ని అమలు చేయాలి..
- హైస్కూల్ ప్లస్ పాఠశాలలు కొనసాగించాలి..
- బదిలీలలో విద్యాసంవత్సరాలను ప్రామాణికంగా తీసుకోవాలి..
- బదిలీలలో పనితీరు పాయింట్లు వద్దు..
- ఎస్టీటీఎఫ్ డిమాండ్..!




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాల విద్యలో సంస్కరణలు చేపడుతున్న అధికారులు ఉపాధ్యాయుల భవితవ్యంపై సరైన ప్రకటన చేయకపోవడంతో ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని ఎస్టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గోర్ల సుధాకర్ అన్నారు.గురువారం స్థానిక ఎస్టీటీఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లా జీఓ117 ఉపసంహరించుకున్నట్టు అధికారులు ప్రకటించారు కానీ 3,4,5 తరగతుల విద్యార్థులను ఉన్నత పాఠశాలలకు వెనక్కి తీసుకొచ్చే క్రమంలో అక్కడ పనిచేసే స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను ఎక్కడ నియమిస్తారో అధికారులు తేల్చలేదన్నారు. ఇటీవల గుర్తింపు లేని ఉపాధ్యాయ సంఘాలతో పాఠశాల విద్యా డైరెక్టర్ విజయరామరాజు తాడేపల్లిగూడెం స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో మూడు గంటల పాటు సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘం నేతలు అనేక సందేహాలను లేవనెత్తగా వాటికి అధికారుల నుండి స్పష్టమైన సమాధానం లేదన్నారు. హైస్కూల్ ప్లస్ లలో పనిచేస్తున్న 1830 మంది పీజీటిలను తిరిగి స్కూల్ అసిస్టెంట్లుగా పాఠశాలలకు పంపుతారా అనే విషయం స్పష్టత లేదన్నారు.అన్ని పాఠశాలల్లో సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని అమలు చేసి మిగులు ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను చేపట్టాలన్నారు. హైస్కూల్ ప్లస్ పాఠశాలలు రద్దు చేయకుండా వాటిని కొనసాగించాలని,అక్కడ పనిచేసే పీజీటిలను క్రమబద్ధీకరణ చేయాలని అన్నారు.ఉపాధ్యాయ బదిలీలకు విద్యా సంవత్సరాలను ప్రామాణికంగా తీసుకోవాలన్నారు.2017లో స్థానచలనం పొందిన ఉపాధ్యాయులను కంపల్సరీ బదిలీ క్రమంలో ఉంచాలని బదిలీ చట్టంలో ఉపాధ్యాయులకు పనితీరు పాయింట్లు వద్దని వాటితో తీవ్ర అన్యాయం జరుగుతుందని దీనివల్ల పైరవీలకు అవకాశం ఏర్పడుతుందని అన్నారు. కేవలం సర్వీస్ పాయింట్లు, ప్రిఫరెన్షియల్ పాయింట్ల తోనే బదిలీలు జరపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ధరణీ కుపేంద్ర, జిల్లా అధ్యక్షులు నాగరాజు,ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, సభ్యులు రామకృష్ణ పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లాలి ..ఎమ్మెల్యే బీవీ

**షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ**


షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శ్రీ నీలకంటేశ్వర స్వామి జాతర సందర్భంగా వివిధ పోటీల్లో భాగంగానే షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు కూడా ఏర్పాటు చేశారు. గురువారం స్థానిక ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ఎమ్మెల్యే బీవీ షటిల్ ఆడుతూ పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా బ్యాడ్మింటన్ ఆట పై మరింత మందికి మక్కువ పెరుగుతుందన్నారు. గత 25 ఏళ్ల క్రితం నా తండ్రి మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి గారు ఎంతో ముందు చూపుతో ఈ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఇండోర్ స్టేడియంను అభివృద్ధి దిశలో ముందుకు తీసుకె ళ్తామని, క్రీడాకారులు కావాల్సిన సౌకర్యాలు మరింత కల్పిస్తామని పేర్కొన్నారు. షటిల్ బ్యాడ్మింటన్ ఆర్గనైజర్లు, టిడిపి నాయకులు, పార్టీ కౌన్సిలర్లు, తదితరులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# రేషన్ షాపు డీలర్‌ను వెంటనే సస్పెండ్ చేయండి

**మండల తహశీల్దారుకు ఫిర్యాదు చేసిన బసలదొడ్డి గ్రామస్తులు**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలోని13వ రేషన్ షాపుడీలర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని గురువారం బసలదొడ్డి గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు మండల తాహశీల్దారు శ్రీనాథ్ కు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు హనుమన్న. అయ్యప్ప. రామాంజినేయు లు విలేకరులకు తెలిపారు. అలాగే ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి నెలా నెలా రేషన్ కు నిత్యావసర సరుకుల పంపిణీ చేస్తుందని వారు చెప్పారు. షాపుకు ఇచ్చే స్టాక్ పాయింట్ లో డీలర్ రేషన్ కార్డుదారులకు బియ్యంతోపాటు చెక్కర కంది బేడలు సక్రమంగా పంపిణీ చేయకుండానే అక్రమాలకు పాల్పడుతున్నాడని వారు ఆరోపించారు. ఇటీవల సివిల్ సప్లయ్ అధికారులు రేషన్ షాపును తనఖీ చేసి సంబంధిత డీలర్ కృష్ణరెడ్డి పై కేసు కూడా నమోదు అయిందని వారు అన్నారు. అలాగే తాహశీల్దారు శ్రీనాథ్ సంబంధించిన డీలర్ పై చర్యలు తీసుకో వాలని లేని పక్షంలో అదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ దృష్టికి తీసుకెళ్లినున్నట్లు వారు తెలిపారు.

# ఎం ఆర్ కంపెనీ కాంట్రాక్టు రద్దుచేయాలి ..ప్రజాసంఘాల నాయకులు

**ఎం ఆర్ కంపెనీ ద్వారా స్టీల్ ప్లాంట్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి**

**ఓర్వకల్లు,మేజర్ న్యూస్ :** ఎంఆర్ కంపెనీ కాంట్రాక్ట్ తక్షణమే జయరాజ్ స్టీల్ ప్లాంట్ పరిశ్రమ రద్దు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎం ఆర్ కాంట్రాక్ట్ కంపెనీ ద్వారా జయరాజ్ ఇస్పాత్ స్టీల్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులతో కలిసి ప్రజా సంఘాల నాయకులు సిపిఐ మండల సహాయ కార్యదర్శి సుధాకర్, ఆర్ వి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్, ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్న స్టీల్ ఫ్యాక్టరీ ప్రధాన గేటు ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయరాజ్ ఇస్పత్ స్టీల్ పరిశ్రమలో పనిచేయుటకు ఎం ఆర్ కంపెనీకి కాంట్రాక్ట్ ఇవ్వడం జరిగిందని కంపెనీ ద్వారా జయరాజ్ పరిశ్రమలో దాదాపు 70 మంది దాకా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారని కానీ పనిచేస్తున్న వారికి జీతాలు సమయానికి ఇవ్వడం లేదని అదేవిధంగా స్టీల్ ప్లాంట్ల ఉద్యోగాలు అని చెప్పి వేరే పనులు చేయిస్తున్నారని వాపోయారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని చుట్టుపక్కల గ్రామాల నుండి పనిచేయడం కోసం వస్తున్నారని ఇచ్చే జీతాలు రవాణా ఖర్చులు కుటుంబ పోషణకు సరిపోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించి కార్మికులకు ఉపాధి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎం ఆర్ కంపెనీ ఈడి లీలాంచల్ సింగ్ స్పందించి అక్కడికి చేరుకొని కార్మికులతో లేబర్ యాక్ట్ ప్రకారం జీతాలు, ఉద్యోగ భద్రత కల్పిస్తామని కార్మికులకు ప్రజాసంఘాల నాయకులకు ధర్నా విరమించారు. విషయం తెలుసుకున్న ఎస్సై ఫ్యాక్టరీ దగ్గరకు చేరుకొని సమస్య ఏదైనా ఉంటే కార్మికులు యాజమాన్యంతో చర్చించుకోవాలని లేబర్ డిపార్ట్మెంటును సంప్రదించాలని తెలిపారు.



# ఉపాధి పనులు కల్పించండి..నంద్యాల కలెక్టర్


క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామ పంచాయతీలో ప్రతిరోజు వందమంది ఉపాధి వేతనదారులకు పనులు కల్పించి నిర్ధేశించిన లేబర్ బడ్జెట్ మొబిలైజేషన్ లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద నిర్ధేశించిన లేబర్ బడ్జెట్ మొబిలైజేషన్‌కు సంబంధించి ఇంకా 16లక్షల 5వేల మంది పనిదినాలు కల్పించాల్సి ఉందని ప్రతిరోజు ప్రతి గ్రామ పంచాయతీలో వందమంది ఉపాధి వేతనదారులకు పనులు కల్పించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఏపీఓ, ఏపీడీ, ఎంపీడీఓలను ఆదేశించారు. సమయం తక్కువగా ఉందని నిర్ధేశించయిన లేబర్ బడ్జెట్ లక్ష్యాన్ని మండలాలు, గ్రామల వారీగా రోజువారీ లక్ష్యాన్ని నిర్ధేశించుకుని ప్రతి గ్రామ పంచాయతీలో వందమంది ఉపాధి వేతనదారులకు పనులు కల్పించేలా చర్యలు తీసుకుంటూ మార్చి 31వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్ మ్యాండేస్ కింద 90రోజుల పనిదినాలు ఉపాధి వేతనదారులకు కల్పిస్తే దినసరి సరాసరి రేటు పెరుగుతుందన్నారు. మంజూరు చేసిన 850 గోకులం షెడ్ల నిర్మాణాలకు గాను 276 మాత్రమే పూర్తి చేశారని మిగిలిన పశువుల షెడ్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ఇళ్ళ నిర్మాణం కింద ఇటీవల నిర్దేశించిన 4,772 గృహ నిర్మాణాల లక్ష్యాన్ని మార్చి 31వ తేదీలోగా పూర్తి చేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హౌసింగ్ డీఈ, ఏఈలను కలెక్టర్ ఆదేశించారు. సచివాలయ సిబ్బందికి కేటాయించిన 8 రకాల సర్వేలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయించాలని ఎంపీడీఓలను కలెక్టర్ ఆదేశించారు. సోషల్ ఆడిట్ ద్వారా షెడ్యూల్డ్ కులాల డేటా ధృవీకరణ, తప్పిపోయిన పౌరుల మ్యాపింగ్, ప్యాక్స్ కంప్యూటరీకరణ, కమ్యూనిటీ ప్రొఫైల్ నవీకరణ, ఎన్‌పిసిఐ అనుసంధానం, హౌస్‌హోల్డ్ జియో ట్యాగింగ్, ఆధార్ ప్రత్యేక శిబిరాలు, తదితర సర్వేలను పూర్తి చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగుల హాజరు ఇన్‌టైం, అవుట్‌టైం ఖచ్చితంగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో డ్వామా పీడీ జనార్ధన్‌రావు, హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్య, పశుసంవర్ధక అధికారి గోవిందనాయక్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- రైతు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది
- పశువులకు బీమా సౌకర్యం కల్పిస్తున్న ప్రభుత్వం
- ప్రతి గ్రామానికి సాగునీరు అందిస్తాం
- ఒంగోలు ఎద్దుల బల ప్రదర్శన పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ


ఎద్దుల బల ప్రదర్శన పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతిరైతు ఆనందగా ఉంటూ సుభిక్షంగా పంటలు పండించుకుంటున్నారని, వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా స్థానిక వివర్స్ కాలనీ మైదానంలో రాష్ట్రస్థాయి ఒంగోలు ఎద్దుల బల ప్రదర్శన పోటీలను ఎమ్మెల్యే బీవీ గురువారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మిగనూరు జాతర అంటే రాష్ట్రంలో నుంచి నలుమూలల క్రీడ సంబరాల్లో, రైతు సంబరాల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. ఎమ్మిగనూరు పట్టణం, గ్రామ గ్రామాన తాగునీరు సాగునీరు అభివృద్ధి విషయంలో పద్మశ్రీ మాచాని సోమప్ప తర్వాత నా తండ్రి మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి అని గర్వంగా చెబుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఐదేళ్లలో దూరమైన సంబరాలు వారికి స్వేచ్ఛ వచ్చిందన్నారు. గత ప్రభుత్వం సీఎం చంద్రబాబు వస్తే వర్షాలు పడవని తప్పుడు ప్రచారం చేశారు కానీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి వర్షాలు పడుతున్నాయని దీనికి ఎవరు సమాధానం చెబుతారని విమర్శించారు. గురు రాఘవేంద్ర ప్రాజెక్టును గత వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేస్తే తాను ఎమ్మెల్యేగా కొన్ని రోజుల క్రితం మరముత్తుల పనుల కొరకు కోటి రూపాయలు మంజూరు చేసి ప్రాణం పోశామన్నారు. రైతు కష్టపడి పంటలు పండిస్తేనే ఎంతటి నాయకుడైన, ఎంతటి వారినైనా 5 వేళ్ళు నోట్లో పోవాలంటే రైతు సుభిక్షంగా ఉండాలన్నారు. గోదావరి పెన్నా అనుసంధానం చేసి గతంలో పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు నీళ్ల తెచ్చిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు, ఆ తర్వాత నా తండ్రి బివి మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం నాశనం చేసిన ఆర్డీయస్ ప్రాజెక్టును మళ్ళీ తెచ్చి ప్రతి గ్రామానికి ప్రతి రైతుకి ప్రతి పంటలకు సాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు. మన ప్రభుత్వం వచ్చాక పశువుల గణన కూడా చేపట్టామని దీని ద్వారా ఇంటికి పశువుల సంపద ఎంత ఉందో వాటికి ఇబ్బంది వస్తే పశువులకు భీమా సౌకర్యం కూడా కల్పించిన ఘనత మన సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. పాడి పరిశ్రమను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఎద్దుల బల ప్రదర్శన పోటీల్లో నాలుగు కేటగిరీల వృషభ రాజులు పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, టిడిపి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపిపై సిఐ చెయ్యి చేసుకోవడం దారుణం

- జాతర ఉత్సవాల్లో పోలీస్‌ల తీరుపై బుట్టా మండిపాటు


విలేఖర్ల సమావేశంలో బుట్టా రేణుక

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు శ్రీ నీలకంఠేవ్వర జాతర ఉత్సవాలు అందరూ ఎంతో అనందంగా జరుపుకుంటే ఓ ప్రజా ప్రతినిధి అయిన ఎమ్మిగనూరు మండల పరిషత్ అధ్యక్షులు కేవన్నపై సిఐ స్థాయి అధికారి చెయ్యిచేసుకోవడం దారుణంగా ఉందంటూ ఎమ్మిగనూరు వైకాపా సమన్వయకర్త బుట్టా రేణుక ఈ ఘటనపై మండి పడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో విలే ఖర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి పాలన అధికారంలోకి వచ్చాక పోలీసులు అంటే అందరూ కాదు కొందరు చాలా దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఏకంగా ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రోటోకాల్ ఉన్న ప్రతినిదిపైనే ( ఎమ్మిగనూరు మండల ఎంపిపి)దుర్భాషాలు ఆడటం, చెయ్యెత్తి కొట్టడం ఎంత దారుణమైన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయో ప్రజలు పోలీస్ అధికారుల చేష్టలను చూస్తున్నార ంటూ అగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా స్వామ్యంలో ఉన్నామాలేదా అని తలపిస్తుందన్నారు. రాజ్యంగం పోలీస్‌లు ఇలా తనూ ఎంపిపి అని చెప్పినా వినకుండా కొట్టడం ఎంతవరకు సబబుగా ఉంటుందో కొట్టి ఆ అధికారి అర్థం చేసుకుని మా ఎంపిపికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు అతి ఉత్సాహంతో అధికారులే చేస్తే సాదారన కానిస్టేబుల్లు ఏలా ఉండాలో అలోచించి ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవు పలికారు. సిఐపై విచారించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఏడవరోజుకు చేరిన దేహధారుడ్య పరీక్షలు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని ఏపీఎప్పీ రెండవ బెటాలియన్‌లో కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు నిర్వహిస్తున్న దేహదారుఢ్య పరీక్షలు ఏడవరోజుకు చేరుకున్నాయి. గురువారం మొత్తం 600మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా 320మంది అభ్యర్థులు హాజరయ్యారు. హాజరైన అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించి ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మేజర్‌మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వారికి 1,600మీటర్ల పరుగు, 100మీటర్ల పరుగు, లాంగ్‌జంప్ పరీక్షలు నిర్వహించారు. ఏదైనా సమస్యలపై, ఇతర కారణాలతో అప్పీలు చేసుకున్న అభ్యర్థులు 28వతేదీన హాజరుకావాలని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్‌కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి.హుసన్‌పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ క్రిష్ణమోహన్, డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డీపీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పరుగు పందెంలో పాల్గొన్న అభ్యర్థులు

## జగన్ చీప్‌రాజకీయాలు మానుకోవాలి

– కర్నూలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** జగన్ చీప్ రాజకీయాలు మానుకోవాలని కర్నూలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. గురువారం నగరంలోని తన కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. జగన్ అధికారంలో ఉన్న సమయంలో అధికార మదంతో చంద్రబాబుపై కక్ష సాధింపులకు పాల్పడి కోర్టులలో శృంగభంగం అయ్యాడన్నారు. కక్ష సాధింపుల్లో భాగంగా జగన్ చంద్రబాబు రూ.240కోట్ల అవినీతికి పాల్పడ్డాడని అక్రమంగా అరెస్టు చేయించి 52రోజులపాటు జైలులో ఉంచి శునకానందం పొందారన్నారు. జగన్ ప్రభుత్వం మోపిన ఆరోపణల్లో ఎటువంటి నిజం లేదని సుప్రీం కోర్టు తేల్చి చంద్రబాబును విడుదల చేయాలని ఆదేశించిందన్నారు. 2024లో ప్రజాక్షేత్రంలో జగన్‌కు పరాభావం జరిగితే, సుప్రీం కోర్టులో కూడా ఇదే జరిగిందన్నారు. జగన్‌కు ఓ క్షణమైనా జైలు జీవితం తప్పదన్నారు. ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

## పౌర గుర్తింపు సర్వే వేగవంతం చేయాలి : నగర పాలక కమీషనర్


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ ఎస్.రవీంద్రబాబు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగర వ్యాప్తంగా పౌర గుర్తింపు సర్వేను వేగవంతం చేయాలని నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం నగరంలోని నగర పాలక సమావేశ భవనంలో సచివాలయ కార్యదర్శులతో సర్వే పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇప్పటికీ 80,553మంది పౌరులు రికార్డుల్లో లేరని, వారిని వంఎటనే గుర్తించి ఆయా సచివాలయ పరిధిలో ఉన్నట్లు నిర్ధారించాలని ఆదేశించారు. ఈ నెలాఖరులోగా సర్వే పూర్తి చేయాలని, జాప్యం చేయకుండా సిబ్బంది పకడ్బందీగా సర్వే నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి.క్రిష్ణ, అధికారులు సాదిక్, ఎం.కుమార్ పాల్గొన్నారు.

## నవోదయ పరీక్షల నిర్వహణపై అవగాహన






**కర్నూలు విద్య /ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఈనెల 18 వ తేదిన నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతి ప్రవేశ పరీక్షలను సజావుగా జరిగేందుకు అబ్జర్వర్లు పాత్ర కీలకం అయ్యిందని కావున 22 సెంటర్లులో సరిగే ఈ పరీక్షలను విజవంతంగా ముగించాల్సిన బాద్యతో ముందుకు పోదాం అంటూ ఎంఈఓ ఆదాంబాషా, బనవాసి నవోదయ ప్రిన్సిపల్ పద్మావతిలు సూచించారు. గురువారం కర్నూలు పట్టణంలోని మాంటేస్సోరీ పాఠ శాలలో నిర్వహించిన అవగామన సదస్సులో వారు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో నవోద ఆరవతరగతి ప్రవేశం కోరుతూ 6, 035 మంది విద్యార్థులు 18వ తేదిన పరీక్షలు రాయబోతున్నారు కావున పరీక్ష కేంద్రాలను 22 కేటాయించడం జరిగిందన్నారు. కావున ప్రతిఒక్కరూ ఈ పరీక్షలను సజావుగా జరిగేందకు సహకరించాలన్నారు. పరీక్షల కేంద్రల వద్ద అన్నీ ఏర్పాట్లు చేయ్యడం జరుగుతుందన్నారు.

## 19న కబడ్డీ సీనియర్స్ పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో ఈ నెల 19వతేదీన కబడ్డీ సీనియర్స్(స్త్రీలు, పురుషుల) ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు కర్నూలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మల్లికార్జునరెడ్డి, సెక్రటరీ సుభకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల బరువు 80కేజీలలోపు ఉండాలన్నారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9701012329 నెంబరును సంప్రదించాలన్నారు.